విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 12 జనవరి 2024 8పేజీలు

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా తిరుపతి జిల్లాకు చెందిన ఏ.రామానాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి ఈశ్వరయ్య కే వి వి ప్రసాద్ ప్రకటించారు . ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పద్దెనిమిదవ మహాసభలు రాజమండ్రిలో ఘనంగా జరిగాయని ఆ మహాసభల్లో ఏ రామానాయుడు తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ గా, సర్పంచ్ల సంఘం జిల్లా కార్యదర్శిగా రెండు పర్యాయాలు పనిచేశారని అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేశాడని రైతుల పట్ల, రైతాంగ సమస్యల పట్ల మంచి అవగాహన కలిగి ఉన్నందున ఆయనను ఎన్నుకున్నట్లు వారు కొనియాడారు . ఈ సందర్భంగా నూతనంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన

2లో

సమ్మె విరమణ సంతోషం

---- కమిషనర్ ----

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు 16 రోజులుగా చేపట్టిన సమ్మె విరమించడం సంతోషంగా ఉందని కమిషనర్ మిటికిరి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరం వద్దకు చేరుకుని ఆయన కార్మిక సంఘ నాయకులతో చర్చించారు. స్థానిక సమస్యలను కూడా సాధ్య మైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్మి కులు పోరాడి హక్కులు సాధించుకున్నారని హర్షం వ్యక్తం చేశా రు. తొలిరోజు ప్రధాన రహదారులలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కార్మికులకు సూచించారు. సీఐటీయూ నాయ కులు గోపీనాథ్ మాట్లాడుతూ పదహారు రోజుల నిరవధిక సమ్మెకు ప్రభుత్వ హామీలతో తాత్కాలికంగా విరమించామన్నారు. పర్మినెంట్ చేయాలనే ఒక్క డిమాండ్ తప్ప దాదాపు మిగిలిన అన్ని డిమాండ్లు పరిష్కరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే లిఖిత పూర్వకంగా జీఓ రూపంలో ప్రకటించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జోగి శివకుమార్ ,సురేష్,అడపాలప్రసాద్,కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

"స్వచ్ఛ సర్వేక్షణ్ 2023"లో తిరుపతికి రెండవ ర్యాంక్

వాటర్ ప్లస్, 5 స్టార్ రేటింగ్స్ ర్యాంకులో సర్టిఫికేషన్

విశాలాంధ్ర - తిరుపతి : స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 లో తిరుపతి నగరపాలక సంస్థ అవార్డుల మోత మోగించింది. పదిలక్షల జనాభా కలిగిన పట్టణాల్లో రెండవ ర్యాంకు, జాతీయ స్థాయిలో క్లీనేస్ట్ సిటీ గా తిరుపతి నగరపాలక సంస్థ కు జాతీయ స్థాయిలో 8వ ర్యాంక్ సాధించింది. మరోమారు వాటర్ ప్లస్ సిటీ గాను, గార్బేజ్ ఫ్రీ సిటీ గా కూడా సర్టిఫికేషన్ కూడా పొందడం జరిగింది.గురువారం న్యూడిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 2023 స్వచ్ఛ సర్వేక్షణ్ ఫంక్షన్ లో.. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి హర్ దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా ఈ అవా ర్డులను నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష , కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్, డిప్యూటీ మే యర్ ముద్ర నారాయణ, అధికారులు అందు కున్నా రు.ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ , డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ టిటిడి చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్లు అభిన య రెడ్డి, కార్పొరేటర్ల సూచనలు, నగర ప్రజలు, ప్రజారోగ్య కార్మికులు, అధికారులు సమిష్టి కృషి, సహకారంతోనే జాతీయ స్థాయిలో ఈ అవార్డులు దక్కాయని అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 లో అవార్డులు సాధించడం పట్ల పలువురు కార్పొరే టర్లు, అధికారులు, ప్రజలు,

2లో

వాలంటీర్ల సేవలకు వెలకట్టలేం

8లో

---- తిరుపతి వేదికగా ----

14వ హాకీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ మెన్

- రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్‌షిప్ - 2024 పోటీలు
- భారత జాతీయ క్రీడ హాకీలో సత్తా చాటాలి..
- ముఖ్య అతిథి తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు కొనసాగనున్న హాకీ పోటీలు

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతి ఎస్వీయూ క్రీడా మైదానం వేదికగా 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ 'జూనియర్ మెన్ రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్ షిప్ - 2024' పోటీలు గొప్ప వేడుకగా ప్రారంభమయ్యాయి. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్ షిప్ - 2024 పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. క్రీడాకారులను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతే కాకుండా బాగా ఆడాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా హాకీ బ్యాట్ చేత బట్టి కాసేపు క్రీడాకారులతో ఆడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఈ హాకీ పోటీల నిర్వహణకు తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి రూ.50 వేలు నగదును నిర్వహకులు, జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డికి అందజేశారు.

2లో

చిరు వ్యాపారులకు

అండగా రాష్ట్ర ప్రభుత్వం

- చిత్తూరు ఎంపి

విశాలాంధ్ర -చిత్తూరు : చిరు వ్యాపారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతున్నదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప పేర్కొన్నారు.వరుసగా 8 వ విడత జగనన్న తోడు కింద పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, ఒక్కొక్కరికి రూ. 10,000, అంతకు పైగా 3,95,000 చిరు వ్యారులకు రూ. 417.94 కోట్ల వడ్డీలేని కొత్త రుణాలు,మొత్తం 16,73 ,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్మెంట్ కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను గురువారం సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి శ్రీ.వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి.ఈ కార్యక్ర మానికి చిత్తూరు జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మో హన్,జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ ఎన్.రాజ శేఖర్,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప మాట్లాడుతూనిరుపేదలైన చిరు వ్యాపారులు హస్తకళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్ళ మీద వారి నిలబెడుతూ ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 రుణం సున్నా వడ్డీకి అందిస్తూ రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి ఆ రూ.10,000 కు అదనంగా ఏడాదికి మరో వెయ్యి రూపాయలు చొప్పున జోడిస్తూ రూ.13000 వరకు వడ్డీ లేని రుణంలో అందించడం జరుగుతుందని ఇది చిరు వ్యాపారులకు ఆర్థికంగా ఎంతో అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ.జగనన్న తోడు కింద జిల్లా లో 15,085 మందికి రూ.15.96 కోట్లు లబ్ది చేకూరు తుందని, ఇందులో అర్బన్ పరిధిలో 4,347 మంది లబ్ధిదారులకు రూ.4.60 కోట్లు, గ్రామీణ ప్రాంతాలలోని10,738 మంది లబ్ధిదారు లకు రూ.11.36 కోట్లుజమ కావడం జరిగిందనన్నారు.క్రమం తప్ప కుండా బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లించిన చిరువ్యాపారుల కు,సాంప్రదాయ వృత్తి వ్యాపారులకు ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించే కార్యక్రమం లో భాగం గా జిల్లాలోని 28,450 మందికి రూ. 76.23 లక్షలు జమ కావడం జరిగిందని, ఇందులో అర్బన్ పరిధి లో 9,763 మంది లబ్ధిదారులకు రూ.26.16 లక్షలు,గ్రామీణ ప్రాంతాలలోని 18,687 మంది లబ్ధిదారులకు రూ.50.07 లక్షలు జమ కావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, జెడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతి, డి ఆర్డి ఎ పిడి తులసి,జెడ్పీ సీఈఓ ప్రభాకర రెడ్డి,జిల్లా యువజన సంక్షేమ అధికారి ప్రదీప్ కుమార్, లబ్దిదారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

రామానాయుడు ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి) ఏ రామానాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అనేక రకాలగా నష్ట పోతున్నారని రైతులను ఆదుకోవడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని తీవ్రంగా విమర్శించారు . ప్రభుత్వాలు రైతులకు నాణ్యమైన విత్తనాలు కాకుండా కల్తీ విత్తనాలు ఇవ్వడం , ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించక పోవడం, పండిన పంటల కు గిట్టుబాటు ధరలు కల్పించక రైతులను అన్నీ విధాల నష్టాల ఊబి లోకి నెడుతున్న పాలకుల పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు . ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాపై నమ్మకం తో నన్ను ఎన్నిక చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నా శక్తికి మించి పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు.

తిరుపతికి రెండవ ర్యాంక్

(మొదటి పేజీ తరువాయి) ప్రజా ప్రతిని ధులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, శాని టరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

14వ హాకీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ మెన్

(మొదటి పేజీ తరువాయి) అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసం గించారు. మన జాతీయ క్రీడలో బాగా రాణించి గొప్ప గుర్తింపును తెచ్చుకోవాలని క్రీడాకారులకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్స హిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్ షిప్ - 2024 పోటీలలో జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొంటుం డటం గొప్ప విషయమన్నారు. వారి క్రీడా స్ఫూర్తితో మిగిలిన క్రీడాకారులు కూడా మెళకువలు నేర్చుకోవడంతో పాటు మెరుగైన ఆటతీరును ప్రదర్శిస్తారని ఆశించారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి రజినీ అంతర్జాతీయ స్థాయిలో హాకీ గోల్ కీపర్ గా రానిస్తుండటం గర్వకారణంగా ఉందన్నారు. జిల్లా, రాష్ట్రం పేరును ఇనుమడింప చేసేలా ఆత్మవిశ్వాసంతో కృషి చేయాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు.ఏపీ హాకీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చాణక్య రాజు మాట్లాడుతూ.. తిరుపతి వేదికగా నిర్వహించే హాకీ టోర్నీలకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు వివరించారు. హాకీ క్రీడ పట్ల యువత ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలియజే శారు. తిరుపతిలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు హాకీ పోటీలు కొనసాగు తాయని పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు టీమ్ లు పోటా పోటీగా రాణించారు. తమ ఆట తీరుతో ప్రేక్షకులను కట్టిపడేసారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి థామస్ పీటర్, పీఈటీ అండ్ పీడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో మహిళలకు ముగ్గుల పోటీలు

-13న ఆలయం ముందు పోటీల నిర్వహణకు ఏర్పాట్లు

-విజేతలకు బహుమతులు పంపిణీ చేయనున్న చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తుమ్మల గుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. ఈనెల 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 2గంటల నుంచి ఆలయం ముందు ముగ్గుల పోటీల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ముగ్గుల పోటీలలో విజేతలకు నిలిచిన మహిళలకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేతులు మీదుగా బహుమతులను పంపిణీ చేయనున్నారు. ఆసక్తి గల మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.

టీడీపీ నేత మృతికి నివాళి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం శేషమనాయుడుకండ్రిగలో తెలుగుదే శం పార్టీ నాయకులు గుప్త శ్రీధర్ నాయుడు మృతి చెందడంతో గురువారం ఆ పార్టీ నాయకులు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీధర్ నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అదేవిధంగా మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని చెప్పడంతో పాటు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఎంజీఎం విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం విద్యా సంస్థల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వ హించారు. ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు భోగి మంటలు వేసి పిల్లలతో కొత్త సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుడ్లూరు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ... తెలుగు సాంప్రదాయ పండుగలను , సంప్రదాయాలను మరచి పోకుండా భావి తరాలకు అందించాలన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు భోగి మంటల ముందు నృత్య ప్రదర్శనలు చేస్తూ ఆనందంతో కేకలు వేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు తండ్రి లింగమనాయుడుపల్లి మాజీ సర్పంచ్ చెంచు రామానాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, పాఠశాల హెడ్మాస్టర్ మునిరత్నంనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన ను పక్కాగా నిర్వహించండి : ఎంపీడీవో

విశాలాంధ్ర - పాకాల : ఈనెల 19వ తేదీ నుండి పాకాల మండలంలో చేపట్టనున్న సమగ్ర కుల గణన ను పక్కాగా నిర్వహిం చాలని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 19వ తేదీ నుండి అన్ని సచివాలయాల పరి ధిలో పంచాయతీ కార్యదర్శులు, సచివాల య సిబ్బంది, వాలంటీర్లు తో కలసి కులగ ణన నిర్వహిస్తా రన్నారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కులగణన నమోదు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. ఏదైనా సందేహాలు కలిగితే తమను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాదం ,జెడ్పీటిసి పద్మజా రెడ్డి, వైస్ ఎంపీపీ నాగూర్ బి రహీం ,రాష్ట్ర బీసీ కార్పొ రేషన్ డైరెక్టర్ ముబ్బు నేని రఘుపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎఫ్డిఏ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - వెంకటగిరి : ఎఫ్డిఏ సర్వసభ సమావేశం వెంకటగిరిలోని ఎంజీఆర్ కళ్యాణమండపంతో డిఎఫ్ఓ అధ్యక్షత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తిరుపతి సర్కిల్ సిఎఫ్ఓ నాగేశ్వ రరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి వెంకటగిరి నాయుడుపేట కాళాస్తి సత్తి వేడు ఫారెస్టర్ ఆఫీసర్లు వారి సిబ్బంది వన సంరక్షణ సమితిలో చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ స్క్వాడ్ డిఎఫ్ఓ వెంకటగిరి సబ్ డిఎఫ్ఓ తదితరులు పాల్గొ న్నారు. ఎఫ్డిఏ చైర్ పర్సన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ గతం ఆరు నెలల నుండి వన సంరక్షణ సమితిలో వేయబడిన జామాయిల్ ప్యాంటేషన్లు ఆర్ఎస్టిఆర్డి ఈ టి జరుగుతున్నాయి. పూర్తయిన ఈఎస్సుకు వచ్చిన ఆదాయం నుండి 50% డబ్బులు 10 రోజులు లోపల ఈఎస్ఎస్ సభ్యులకు పంపిణీ చేయాలని ఎఫ్డిఏ లో హామీ ఇచ్చారు. మన సంరక్షణలో ఉన్న సమస్యలను ఆర్ రేంజర్ ఆఫీసర్ డిపిటి రేంజర్ ఆఫీసర వర్వ తీసుకునిమన సంరక్షణలోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు ఈ సమావేశ ఒకు వన సంరక్షణ సమితుల సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ పి బాలకృష్ణ ఈ ఎస్ ఎస్ సమస్యలను పరిష్మ రించాలని సి ఎఫ్ ఓ నాగేశ్వరరావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

టిడిపి కార్యకర్తల పరామర్శించిన కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా, డక్కిలి మండలం దేవునివెలం పల్లి గ్రామం నందు మూడు రోజుల క్రితం టీడీపీ నాయకులు ఇంటి ముందర ఉన్న కాలువలు పూడ్చేసిన వైసీపీ నాయకులు, ప్రశ్నించినందుకు టీడీపీ నాయకులపై రాడ్లు, కర్రలతో వైసీపీ నాయకులు దాడి చేసినందున చికిత్స తీసుకొన్న వారిని పరామర్శించి, వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దాడి చేసిన వారిపై కఠిన తీసుకోవాలని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ కురుగొండ్ల రామకృష్ణ వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి మండల మాజీ జడ్పీటిసి సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి కుమార్ యూనిట్ ఇన్చార్జి శివప్రసాద్ రెడ్డి, నాయకులు మూర్తి, వెంకటయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలి

----- కార్మికుల డిమాండ్ -----

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవేంద్రరావుకు ఈ మేరకు వినతి పత్రం అందజే శారు.ఒకపక్క సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా సంక్రాంతి పండుగ పూట వారితో పాటు వారి కుటుంబాలు కూడా పస్తులతో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి జోక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులును ఆదేశించి మధ్యాహ్నం భోజన పథకం కార్మి కుల కు వెంటనే బకాయి జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షు లు ఎస్.నాగరాజు ఏ పి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయ మ్ములు, స్విపర్ల వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్ .జయకుమారి, ఏఐటియుసి నాయకులు వి సి గోపీనాథ్, కే. మణి, ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర ,ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రమాదేవి, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

జీతాలు ఇచ్చేవరకు సమ్మె విరమించాం

విశాలాంధ్ర - వెంకటగిరి : మున్సిపల్ కార్మికులకు 4 నెలల వేతనాలు ఇవ్వాలి అనే నినాదంతో, సమ్మెను కొనసాగించారు ఇందులో భాగంగా ఇంజనీరింగ్ విభాగం నందు వాటర్ ఆపరేటర్లు ఆఫీస్ విభాగం అటెండర్లు ,మరియు కంప్యూటర్ ఆపరే టర్లు, మరియు శానిటేషన్ సిబ్బంది ,అందరూ కలిసి 90 మంది మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నారని వేతనాలు ఇచ్చేంతవరకు సమ్మె విరమించేది లేదని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్, మాట్లాడారు ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు , శేఖర్, బాలాజీ, రంగ సుబ్బరాయుడు ,ఈశ్వరయ్య ,నరేష్, చక్రి ,సురేష్ ,నాగార్జున్, నాగేశ్వరరావు, జాన శ్రీ ను,వేణు, మురళి , కందప్ప , రవి ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

స్కిమ్స్ కళాశాలలో

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి సమీపంలో ఉన్న స్కిమ్స్ బి-స్కూల్లో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు రమేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులందరూ బాల్య దశ నుంచే పుస్తక పఠనం చేస్తే మంచి మార్గంలో పయనిస్తారన్నారు. అదేవిధంగా కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ సీట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రఘురామ రెడ్డి మాట్లాడుతూ... తల్లి, తండ్రి గురువు దైవం వంటి మానవతా విలువలు కలిగి పెద్దలు యెడల గౌరవ భావం ఉంటే మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయన్నారు. ఇక కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ... ఉపాధ్యా యులు సూచనలు తప్పకుండా పాటిస్తూ క్రమం తప్పకుండా తరగ తులకు హాజరైతే మంచి విజయాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి, డీఎడ్ పూర్వ ప్రిన్సిపాల్ కుమార్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

తారుమిక్సింగ్ ప్లాంటుకు పంచాయతీ అనుమతులు ఇవ్వడంపై

వార్డు సభ్యులు ఫిర్యాదు

అర్జీ రశీదు
Mandal Grievance Day-Tirupati
Sri Y S Jagan Mohan Reddy
GOVINDAMMA
DASUKUPPAM
Executive Officer,Panchayat Raj-Satyavedu
15 Day(s)
TAHSILDAR, SATYAVEDU
Scan QR for Receipt

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో పలు పంచాయతీలలో వార్డు సభ్యులకు తెలియకనే పంచాయతీ సమావేశాలు నిర్వహించినట్టు రికార్డులకెక్కించడం షరా మామూలుగా మారుతుంది.లేదంటే సర్పంచ్ అభీష్టం మేరకు పంచాయతీ తీర్మానాలను గోప్య ంగా ఉంచి వార్డు సభ్యుల నుంచి సంత కాలు తీసుకోవడం జరుగుతుంది.కొన్ని తీర్మానాలపై వార్డు సభ్యులు సంతకాలు పెట్టడానికి నిరాకరించిన పక్షంలో ఫోర్జరీ సంతకాలతో పనులను పూర్తి చేసుకుంటున్నట్టు ఆరోపణలో వినిపిస్తున్నాయి. ఇందుకు మండల పరిధిలోని దాసు కుప్పం పంచాయతీకి సంబంధించి పంచా యతీ పాలకవర్గం సమావేశం నిర్వహించకనే ఇక్కడ ఏర్పాటు అవుతున్న తారు,మెటల్ కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంట్కుకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడంపై పలువురు వార్డు సభ్యులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్టు వెలుగులోకి వచ్చింది.దాసుకుప్పం ఎంపిటిసి బాలయ్య రెడ్డి,పంచాయతీ వైస్ సర్పంచ్ ఉస్మాన్ ,వార్డు సభ్యులు చిరంజీవి,రమేష్, పద్మ,రవణమ్మ, వెంకటేశులు,తులసిరామ్ రెడ్డి,కౌసల్య, మాతయ్య తదితరుల సమక్షంలో వార్డు సభ్యురాలు తడుకు గోవిందమ్మ జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.దాసుకుప్పం పంచాయతీ చెన్నేరి సరిహద్దున ప్రైవేటు వ్యక్తి ఏర్పాటు చేస్తున్న తారుప్లాంట్కు పంచాయతీ సమావేశం నిర్వహించకనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం,దీంతోపాటు జగనన్న కాలనీకి పోవు తాగునీటి పైప్లైన్ ద్వారా పంచాయతీ తీర్మానం లేకుండానే మిక్సిక్ ప్లాంటుకు నీటి పైపులైను ఇచ్చినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిపై విచారించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అయితే తారు ప్లాంట్కు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీపై సంబంధిత పంచాయతీ సెక్రెటరీ రమణ మూర్తిని వివరణ కోరగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,హైవే అథారిటీ నుంచి డాక్యుమెంట్లు సమర్పించడం వల్ల నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది అన్నారు.ఏది ఏమైనా నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీపై జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో వార్డు సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఇటు సర్పంచ్,అటు వార్డు సభ్యుల మధ్య ఇంతకాలం కొనసాగుతున్న అంతర్గత వివాదాలు తెరపైకి వచ్చింది.దీనిపై ఉన్నతాధికారుల విచారణ ద్వారా నిజా నిజాలు నిగ్గు తేలాల్సి ఉంది.

మాజీ సర్పంచ్ సతీమణి మునిలక్ష్మమ్మకి మున్సిపల్ చైర్మన్ ఎంపీపీ నివాళులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : క్రీస్తు శేషులు ఆకుల సుబ్రహ్మణ్యం మాజీ సర్పంచ్ భార్య ముని లక్ష్మమ్మ 90 గురువారం మృతి చెందారు. ముని లక్ష్మమ్మ మృతదేహానికి పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, కార్వేటి నగరం ఎంపీపీ లతా బాలాజీ లు పూలమాలవేసి నివాళు లర్పించారు. రాష్ట్ర బలిజ సంఘం నాయకుడు గోపిరాయల్, మండల వైసీపీ కన్వీనర్ శేఖర్ రాజు, జె సి ఎస్ కన్వీనర్ పురంధర్, సర్పంచులు ధనంజయ వర్మ, గోవిందస్వామి, గోవిందమ్మ, ఎంపీటీసీలు ధనరాజ్, ధన శేఖర్ యాదవ్, నాయకులు వీరస్వామి యాదవ్ లక్ష్మీపతి రెడ్డి, కుప్పారెడ్డి, పైని రెడ్డి, పలువురు సర్పంచులు మాజీ సర్పంచులు నివాళులర్పించే వారిలో ఉన్నారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ ముని లక్ష్మమ్మ భర్త సుబ్రహ్మణ్యం గత 30 సంవత్స రాలుగా సీడీ కండికకు సర్పంచ్ గా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. అదేవిధంగా ఆకుల రాజగోపాల్ ఆకుల చంద్రశేఖర్ ఆకుల భాస్కర్ ఆకుల హరిబాబు ఆకుల శివ ఆకుల గోపి కుటుంబ సభ్యులంతా సినీ డైరెక్టర్గా కెమెరా మెన్ గా పనిచేస్తున్నారన్నారు. గ్రామం అంతా శోకసముద్రంలో నిండిపోయింది.

కలవగుంట భరత్ రెడ్డి దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి మరోసారి దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం జింగిలిపాళెంలో గల చర్చికి ఆయన మార్బల్ టైల్స్ గురువారం ఆయన వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ.. జింగిలిపాళెం చర్చి పాస్టర్ కృష్ణమూర్తి, స్థానిక క్రైస్తవుల విజ్ఞప్తి మేరకు తాను మార్బల్ టైల్స్ అందచేసినట్లు తెలిపారు. గతంలో ఈ చర్చికి తాను ఫ్యాన్లు వితరణ చేశానన్నారు. చర్చికి మార్బల్ టైల్స్ వేస్తే బాగుంటుందని పాస్టర్ కృష్ణమూర్తి, స్థానికులు కోరడంతో వీటిని అందచేశానని కలవగుంట భరత్ రెడ్డి తెలిపారు. చర్చికి మార్బల్ టైల్స్ అందచేసిన కలవగుంట భరత్ రెడ్డిని క్రైస్తవులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు బాలాజీ, వంశీ, ముని రెడ్డి, కుమార్, హేమంత్, కృష్ణ తేజ, రఘు, శ్యామ్, మహేష్, రవి, సోము తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలను భ్రష్టుపట్టించారు

మార్పు కావాలి కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పాతర వేయడంతో వ్యవస్థలన్నీ భ్రెస్ట్ పట్టాయని తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ చింతా మోహన్ ఆరోపించారు. గురువారం ఆయన సత్యవేడులో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చింతామోహన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర సంవత్స రాలుగా విధ్వంసకర పాలన కొనసాగుతుంద న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేదన్నారు. తహసిల్దార్ కార్యాలయంలోనూ,జిల్లా కలెక్టరేట్లోనూ ఉండాల్సిన ఓటర్ల జాబితా పోలీస్ స్టేషన్లో ఉండడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తిరుపతి ఉప ఎన్నికల్లోను దొంగ ఓట్లు అధికంగా పడ్డట్టు స్వయాన ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తారు.పేదల భూములు లాక్కోవడానికి ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ చట్టం పేదల పట్ల శాపంగా మారుతుంది అన్నారు.ఈ నేపథ్యంలోనే చీకటి చట్టాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి కొనసాగిస్తున్న ఆందో ళనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. వేతనాలు పెంచాలంటూ నెల రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు ఆందోళన చేపట్టగా అదే బాటలో సర్వ శిక్ష అభియాన్, మున్సిపల్ కార్మికులు తదితరులు ఉన్నారన్నారు.సొంత చెల్లెలే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని దిక్కరించి బయటికి వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు .బాబ్రీ మసీదును కూలగొట్టి వాటి స్థానంలో దేవాలయాలు నిర్మిస్తున్నారే కానీ, అసలైన రామరాజ్య పరిపాలన రాలేదన్నారు. చుక్కలు నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచడం, వ్యవసాయనే లాభసాటిగా తీర్చి దిద్దడం వంటివి అమలు అయినప్పుడే రామరాజ్య పాలనన్నారు.శ్రీసిటీలోనే వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలకు 20,000 రూపాయలు కనీస వేతనంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రత్యేక ఆర్థిక మండలి సంపదను అందరికీ పంచాల్సి ఉందన్నారు.ఇదే గాక స్థానికేతరులకు కాక ఇక్కడ చదువుకున్న స్థానికులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.ఇప్పటికైనా శ్రీసిటీ యాజమాన్యం కళ్ళు తెరవాలని ఆయన కోరారు.అంతకుమునుపు కాంగ్రెస్ నాయకులతో కలిసి డాక్టర్ చింతామోహన్ సత్యవేడు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇంటింటికి వెళ్లి మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తేజోవతి,ఎన్ఎస్యుఐ షేక్ జావేజ్, రాజేంద్ర నాయుడు,స్థానిక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం, యుక్తి వర్షిని,సుప్రియ,బిందు,వనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన అమావాస్య ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో గురువారం అమావాస్య ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు అభిషేకాలు పూర్తయిన తర్వాత ఉత్సవం నిర్వహించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షు లు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహ ణాధికారి కేవీస్ రామారావు అలంకార మండపంలోని ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ధనపాల్ , పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, ఆలయతనిఖీదారు హరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడే జీడి నెల్లూరులో బీసీ సంఘ జయహో ర్యాలీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు జయహో బీసీ సంఘం ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని గంగాధర నెల్లూరు బీసీ సంఘ అధ్యక్షులు మేళం రవి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీడి నెల్లూరు మండల కేంద్రంలో తానా నుండి గంగాధర నెల్లూరు వరకు జయహో బీసీ ర్యాలీగా వెళ్లి రాజారత్నం బిల్డింగ్ నందు బీసీ సంఘ సమావేశం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోనే 6 మండలాల నుండి బీసీ సంఘం నాయకులు సభ్యులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు సెక్షన్ ఇన్చార్జిలు టిడిపి నాయకులు కార్యకర్తలు కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘ నాయకులు రామకృష్ణ జ్యోతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని లేబర్ ఇన్స్ పెక్టరు రంగనాథ్ కోరారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ స్వేచ్ఛా -1 డ్రైవ్ లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాంరావువీధి, బజార్ వీధి, తేరువీధి, నెహ్రూ వీధి, నగరి వీధి , ప్రాంతాల్లో గల వ్యాపారం సముదా యాల్లో లేబర్ ఇన్స్పెక్టర్ రంగనాథ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వ హించారు. వ్యాపార యజమానులకు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. చట్ట విరుద్ధంగా బాల కార్మికులను నియమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, మండల న్యాయ సేవ అధికార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 5th ADDITIONAL DISTRICT JUDGE :TIRUPATI
O.E.P.No: 184/2021 in
O.S.NO: 12 / 2010
M.Vasudevudu ...D.Hr
Vs
Polisetti Venkatachalapathy ..J.Dr
Notice to J.Dr:
P.Venkatachalapathy, S/o P.Siddaiah, 8-23, Lakshmi Nilayam, S.V.Non Teaching Colony, S.V.University Post, Tirupati Rural Mandal, Tirupati District.

Please take Notice that the D.Hr filed the above petition to bring the property mentioned in the said EP for sale. Notice is ordered under order 21, rule 64 & 66 of CPC on you and it stands posted to 7/2/2024 for your appearance. If you fail to appear in person or through an advocate and file your objections if any on the said date at 10-30 am., the matter will be decided in ex-parte.

M.Nagaraju, Advocate, Tirupati.

In the Court of the IInd Additional Senior Civil Judge of Vijayawada
I.A.No.577/2023,
O.S.No.192/2021
C.Venkatesh ...Petitioner/Plaintiff
Vs
S.Arun Kumar
..Respondent/Defendant
NOTICE TO THE RESPONDENTS
U/o Order-9 Rule-9 of CPC
S.Arun Kumar S/o S.Srinivasulu H.No.5-5-335, Reservoir Road, Tirupati Town & Dist.

Please take notice that the above IA Stands posted to 22.01.2024 for your appearance before the above said Hon'ble Court at 10.30 am if you fail to appear either in person or through an Advocate before the above said court on the said date the matter will be decided in your absence on merits

S.V.Bharat Lakshmi
V.N.Maneedra Jagannadham
Advocates, No.28, Veerapaneni Plaza, Patamata, Vijayawada - 520010
Cell: 9848264644, 9676351255

14, 15 తేదీల్లో జీ తెలుగు లో సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమాలు

విశాలాంధ్ర- తిరుపతి: 14, 15 తేదీల్లో జీ తెలుగు లో సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం కానునట్టు ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఓకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందన్నారు. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుందన్నారు. రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహారించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారన్నారు. 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి ఆద్యంతం వినోదాన్ని పంచుతుందన్నారు. ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుందని, ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకు నేందుకు సన్నద్ధమవుతున్నారు. కాబట్టి, ఆనందం, నవ్వులు మరియు మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు ఈ ప్రత్యేక కార్యక్రమాలని పండగ వేళ అందిస్తుందని చెప్పారు.

ఘనంగా వడ్డెర ఓబన్న జయంతోత్సవం

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు వడ్డెర ఓబన్న జయంతోత్సవానికి పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లి మండలం,బోయకొండ ,ఆర్.ఆర్ కాలనీ నుండి ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు రెడ్డెప్ప ఆద్వర్యం లో చిత్తూరు వడ్డెర సంఘం కార్యాలయం నందు జరిగిన జయంతోత్సవానికి దాదాపు ముప్పై మంది తరలి వెళ్ళారు.అక్కడ భారీ కేక్ కట్ చేసి వడ్డెర సంఘ ఓబన్న జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వడ్డెర సంఘ కమిటీ సభ్యులు పెనుమూరు భాస్కర,మనోహర్,చిరంజీవి ,కొలింపల్లి నరసింహులు, బోయకొండ సుదర్శన,వెంకట్రమణ,చిన్న రెడ్డెప్ప,ఆంజప్ప,తదితరులు పాల్గొన్నారు.

జగనన్న తోడే మహిళలకు అసరా

విశాలాంధ్ర-చౌడేపల్లి : రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంతోనే మహిళా సాధికారత చేకూరిందని మండల వైకాపా అధ్యక్షులు అంజిబాబు అన్నారు. మంగళవారం మండలం లోని కాగతి, దిగువపల్లి గ్రామ పంచాయతీలలోని డ్వాక్రా మహిళలతో వై యస్ ఆర్ ఆసరా ప్రి లాంచింగ్ కార్యక్రమం స్థానిక ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు గాజుల రమూర్తి ,నరసింహ యాదవ్,సుధాకర్ రెడ్డి ల తో కలసి నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు, తో పాటు మండలం లో మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మరియు పార్లమెంటు సభ్యులు మిదున్ రెడ్డి ఆశీస్సు లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినది అన్నారు. రానున్న ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిదున్ ను ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు ,సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ,సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,సర్పంచులు, ఎంపీటీసీ లు సావిత్రి,రఘు రామిరెడ్డి, అనూరాధ, హైమవతి, శ్రీరాములు,మునెమ్మ, వైకాపా ఎస్సీ అధ్యక్షుడు వి. గోవిందయ్య నాయకులు రవికుమార్ రెడ్డి,బాబురెడ్డి,మల్లీశ్వర్ రెడ్డి, ఏ పి యమ్ సర్వోత్తం రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై

ప్రభుత్వం స్పందించాలి

- చంద్రశేఖర్ రెడ్డి

22న జిల్లా కలెక్టర్ ,జిల్లా విద్యాశాఖ అధికారిని కలవనున్న ఏఐటియుసి

విశాలాంధ్ర -తిరుపతి : మధ్యాహ్న భోజన కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈనెల నాలుగవ తేదీన మంత్రి బొత్స సత్యనారాయణ గారిని ప్రాజెక్టు డైరెక్టర్ శోభికాని అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుబ్బారెడ్డిని కలిసి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించడం జరిగిందని సానుకూలంగా స్పందించి సత్వరమే తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.తిరుపతి బైరాగి పట్టెడలో ఏఐటియుసి ఆధ్వర్యంలో గల మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం మరియు స్కూల్ స్విపర్స్ యూనియన్ జిల్లా కౌన్సిల్ మీటింగ్ ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే జీతం 3 వేలు అని ఉదయం గంజీ కాయడం మొదలు జగనన్న గోరు ముద్ద పేరుతో రకరకాల వంటకాలు చేసి పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టడం మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తుంటే వారి శ్రమను గుర్తించడం లేదని వారికి గుర్తింపు కార్డులు లేదని వారికి నాణ్యమైన కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని అలాగే ఈఎస్ఐ- పిఎఫ్ సౌకర్యం కల్పించి కనీసం పదివేల రూపాయలు జీతం ఇవ్వాలి అని సమావేశంలో తీర్మానించడం జరిగింది.ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం కోసం ఈనెల 22వ తేదీ సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ను కలిసి సామూహిక విజ్ఞాపన అందివ్వాలని అలాగే డీఈవో ని కలిసి వినతిపత్రం ఇవ్వాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశానికి ప్రభుత్వ స్కూల్ స్వీపర్సు యూనియన్ జిల్లా కార్యదర్శి లాజరస్ మధ్యాహ్నం భోజన జిల్లా కార్మిక సంఘం అధ్యక్షురాలు ఎన్ రాజేశ్వరి సమావేశానికి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశంలో సుశీల నాగమ్మ సుబ్బమ్మ మనెమ్మ లక్ష్మీదేవి ముని సరిత విష్ణు వెంకట రత్నమ్మ పార్వతమ్మ సునీత మునీశ్వరి రాములమ్మ వరాలమ్మ మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని కళాశాల విద్యార్థినులు రంగు రంగుల ముగ్గులతో కళాశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయలను అనుసరించి గొబ్బమ్మలను ఉంచి గోబ్బియాళ్ళు తట్టి పాటలు పాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులలో మన సంస్కృతి పట్ల అవగాహన కలిగిస్తాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని పాటలు, నృత్యాలతో అలరించారు.

ఆటో రాము మృతికి ఆటో వాలాల శ్రద్ధాంజలి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణలో ఆటో కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో మృతి చెందిన రాం ప్రసాద్(రాము) కు ఘనంగా శ్రద్ధాంజలి ఘంటించారు. రాము చిత్ర పటానికి పూల మాల వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రఫీ, తరుణ్, చిన్న, లక్ష్మయ్య, అంకయ్య, వినయ్, వెంకటయ్య, బండాలయ్య, సిద్దయ్య, రవి, రసూల్, రాజా, వెంకట రమణయ్య, రాఘవ, సుబ్రహ్మణ్యం,వెంకటేశ్వర్లు, తరుణ్, ఖాజా, పోలయ్య,కడూరు సుబ్రహ్మణ్యం,పోలయ్య పాల్గొన్నారు.

పెయ్యి దూడల ఉత్పత్తి పథకం సెక్సస్,స్టాండెడ్,సెమెన్ పథకం పై అవగాహన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని చిన్న కొండామర్రి ,చిట్రెడ్డిపల్లి, పొదలపల్లి గ్రామాలలో జిల్లా,పశుగాణాభివృద్ధి సంఘం పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైక్టక్టర్ డాక్టర్ బాలసుబ్రణ్యం, డాక్టర్.చిరంజీవి,ప్రాంతీయ వైద్యశాల పుంగనూరు,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్ లు క్షేత్ర స్థాయి పెయ్యదూడల పథకం సెక్సిడ్, స్టాండర్డ్,సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ సుమారు 17 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి,ఈ పథకం ద్వారా జన్మించిన 5 లేగ పెయ్యదూడలను సందర్శించి ,పాడిరైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డాక్టర్ బాలసుబ్ర మణ్యం మాట్లాడుతూ పశుపోషకాలకు 1350 రూపాయలు విలువ చేసే సెక్సడ్ స్టాండర్డ్ సెమెన్ సబ్సిసీడి పై రైతుకు 500రూపాయలకే సరఫరా ప్రభుత్వం చేస్తుందని కనుక దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దీనిద్వారా 99 శాతం పెయ్యదూడలే పుడతాయని ఆయన తెల్పారు.ఈ కార్యక్రమం లో పశువైద్యాధికారిడ్క్టార్‌పవన్‌కుమార్,రెడ్డిప్రసాద్,పాడిరైతులు పాల్గొన్నారు.

ప్రజల్లో నూతన క్రాంతి కోసమే సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రజల్లో నూతన ఆనందోత్సవాలను నింపడానికే ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నట్లు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. గురువరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అద్యాపకులతో పాటు విధ్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ముందుగా బోగి మంటలు వేసి విద్యార్థులు గొబ్బిళ్లు తట్టారు. అలాగే విద్యార్థులతో పాటు అధ్యాపకులు సాంప్రదాయ దుస్తువులు దరించి వేడుకల్లో పాల్గొనడంతో చూపరులను ఎంతో ఆకట్టుకుంది. అదే విధంగా కళాశాల ఆవరణాన్ని విద్యార్థులు రంగవల్లులతో సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంక్రాంతి రోజున సూర్య భగవానుడు మకరరాశి నందు ప్రవేశిస్తాడని అందు వల్ల మకర సంక్రాంతి జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ధనంజయరెడ్డి, బాలసుబ్రమణ్యం ఆచారి, సీఎన్ లత, సుబ్బారావు,బాబు, కార్తీక్, రాజశేఖర్, భార్గవి. విశ్వనాధం, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బీద రవిచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, బీసీ నేత, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. బీద రవిచంద్ర యాదవ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆధ్వర్యంలో రోగులకు, సహాయకులకు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీ కోసం నాయుడు ఆదేశాలతో లోకేష్ సహకారంతో అహర్నిశలు పాటుపడుతూ రాయలసీమ జిల్లాల్లో ఇన్చార్జిగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీసీ నాయకులు, నిత్య కృషివలుడు అన్నారు. అటువంటి రవిచంద్రకి అన్ని విధాల కలియుగ వైకుంఠం వెంకటేశ్వర స్వామి దీవెనలు శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసన్న ఆశీస్సులు ఉండి మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ వారు ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డితో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి, పార్టీ యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి రాఘవల యాదవ్, పార్లమెంటు బిసి కార్య నిర్వాహ కార్యదర్శి ఎం.ఎస్ రెడ్డి, పట్టణ మైనార్టీల అధ్యక్షులు షఫీ, ఏర్పేడు మండల బీసీ సెల్ అధ్యక్షులు మునియ్య, పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, పలువురు బీసీ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు ఇండియన్ బ్యాంక్‌చే ఆఫీస్ ఫర్నిచర్ వితరణ

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట ఇండియన్ బ్యాంక్ వారు గురువారం, నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన ఆఫీస్ ఫర్నిచర్ ను వితరణగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరు గురవయ్య కళాశాలకు అవసరమైన ఫర్నిచర్ ను వితరణగా అందజేయాలని ఇండియన్ బ్యాంక్ నాయుడుపేట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎస్ వి ప్రసాద్ ను కోరారు. పైస్థాయి ఉద్యోగులను సంప్రదించిన మేనేజర్, వారి అనుమతితో కళాశాలకు అవసరమైన ఫర్నిచర్ ను అందజేసినట్లు తెలియజేశారు. కళాశాల సిబ్బందికి,విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్ సదుపాయాన్ని కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్ యొక్క ఆవశ్యకతను, వ్యక్తిగత పొదుపు యొక్క అవసరాన్ని మేనేజర్ వివరించారు. విద్యార్థులు రేపటి భవిష్యత్తు కోసం నేటి నుంచే నగదుని భద్రపరచాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఆశిష్ కుమార్,బ్యాంకు ఉద్యోగులు హేమంత్ కుమార్,శంకర్ కుమార్, ప్రవీణ్ కుమార్,వంశీకృష్ణారెడ్డి,మునికుమార్, కళాశాలఅధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ని నోటీసులు ఇచ్చినా... అంగన్వాడీ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

----- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి -----

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ 31వ రోజు సమ్మె సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా నోటీసులతో పోరాటాన్ని ఆపలేరని అన్నారు. విశాఖపట్నంలో ఆయన భవనం కట్టే దానికి మాత్రం 500 కోట్లు ఉంది తప్ప అంగన్వాడీలకు జీతాలు పెంచడానికి బడ్జెట్ లేదనడం దారుణం అన్నారు వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు అంగన్వాడి పోరాటానికి మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముని కుమారి విజయ కుమారి, ధనమ్మ, రాధా పద్మజ, మోహన్‌లక్ష్మి,లలితప్రమీల,హైమావతి,అన్నపూర్ణ,గంగులమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జీజీఎంపీ పనులు పరిశీలన

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజుకండ్రిగ పొట్టగానిపల్లి గ్రామాల్లో జీజీఎంపీ నిధులతో చేపట్టిన మురుగునీటి కాలువ పనులను గురువారం ఆర్డబ్ల్యూఎస్ క్యూసీ డీఈ శ్రీనివాసులు పరిశీలించారు ఈ సందర్భంగా మురుగునీటి కాలువల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఇకపై మురుగునీటి కాలువలను చేపడితే ఎస్టిమేషన్ల కంటే పొడవులను కొంతమేరకు తగ్గించి కాలువలపై స్లాబులను వేయించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవికిరణ్ ఏఈ నందకుమార్ సర్పంచ్ రమేష్ బాబు నాయకులు గురునాథ్ రెడ్డి నాదముని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయతను పంచి..పూలవర్షం కురిపించి

చంద్రగిరిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - చంద్రగిరి: జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు.. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు.. కష్టంలో అండగా నిలిచే వ్యక్తిత్వం.. తాము ఎన్నటికీ మరవలేమని.. చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసి విధేయతను చాటుకుంటామని చంద్రగిరి ప్రజలు మాట ఇచ్చారు. చంద్రగిరి పట్టణంలోని ధర్మరాజుల గుడి వద్ద నుంచి గురువారం గడప గడపకు వెళ్లి సంక్షేమ జాబితాలను అందించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి స్థానిక జనం పూల వర్షం కురిపిస్తూ.. హారతులు పట్టి.. పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో ఆత్మీయతను పంచి జగనన్న పాలనలో తమకు అంతా మంచి జరిగిందంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చంద్రగిరి పట్టణంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి స్థానిక ప్రజల నుంచి వచ్చిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గడప గడపకు వెళుతున్న సమయంలో వాలంటీర్లుచ సచివాలయ ఉద్యోగులు వెంట బెట్టుకుని వెళ్లినందున అన్ని అర్హతలు కలిగియుండి సంక్షేమ పథకాలు అందని వారికి అక్కడికక్కడే సమస్య పరిష్కారం చేసేలా చర్యలు తీసుకున్నారు. చంద్రగిరి పట్టణంలోని పాతపేట, ధర్మరాజులగుడి వీధి, ఆకుతోటవీధి, రాములవారిగుడి వీధి ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో బాలాజీ నాయక్, కొత్తపాటి హరిప్రసాద్ రెడ్డి, బందారు హేమచంద్ర రెడ్డి,సిద్దిక్ బాష ఇతరత్రా అధికారులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం పట్టణం బూతు నెంబర్ 86 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలు పోయే ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ బౌండ్ వీధిలో బాబు షిరిడి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ 20 24 లో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం పద్యం అన్నారు . ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు దేవారెడ్డి సందాని, డేటా అనాలసిస్ట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీఎన్ రామారావు వీరికి స్వాగతం పలికారు. వీరు మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, చిట్టతూరు రైతు భరోసా కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం ద్వారా చేసిన ఈ-క్రాప్ బుకింగ్ స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులలో మాట్లాడుతూ... రబీ సీజన్ కు తొట్టంబేడు మండలంలో సాధారణ విస్తీర్ణం 11,250 ఎకరాలకు గాను ఇప్పటివరకు 10,200 ఎకరాలు నాటడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 6,250 ఏకరాలు ఈ- క్రాప్ బుకింగ్ చేయడం జరిగిదన్నారు. మిగిలిన విస్తీర్ణం నిర్ణీత సమయంలో బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఇక రబీ సీజన్లో 1300 మెట్రిక్ టన్నుల ఎరువు ముందుగా రైతు భరోసా కేంద్రాల్లో తెప్పించగా 1000 మెట్రిక్ టన్నులు అమ్ముడు పోయాయన్నారు. మిగిలిన 300 మెట్రిక్ టన్నులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం పెస్టిసైడ్స్ కూడా అందుబాటులోకి తెచ్చిందని... ప్రతి రైతు బరోసా కేంద్రాల ద్వారా ఇండెంట్ పెట్టి తగిన సమయంలో వాటిని రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ. డి. ఎ (ప్లాంట్ ప్రొటెక్షన్) ధనుంజయ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-కోట:-కోట మండలం గూడలి అరుంధతి వాడలోని శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద అయోధ్య శ్రీరామ చంద్రుని అక్షింతలను తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంత బాబు, సమరసత సేవా సంస్థ తిరుపతి జిల్లా కన్వీనర్ కొండూరు వేంకట రమణారెడ్డి చేతులమీదుగా అందజేశారు.ఈ సంద ర్భంగా దీవి అనంతబాబు మాట్లాడుతూఈనెల 22వ తేదీ అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా స్వామివారి అనుగ్రహం పొందడానికి అయోధ్యలో బాలరామునికి అర్చన చేసిన అక్షింతలను దేశంలోనే కాకుండా విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రతి హిందువు ఇంటికి చేర్పించాలనే సదుద్దేశంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు అక్షింతలను పంపించారన్నారు. సమరసత సేవా సంస్థ,తిరుపతిజిల్లా ధర్మ ప్రచారక్ ఏటూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని విగ్రహప్రాణ ప్రతిష్ఠ ముహూర్తం సందర్భంగా ఈనెల 22వ తేదీన సాయంత్రం ప్రతి హిందువు తమ ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించి స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలన్నారు .అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి రామనామస్మరణతో,భక్తి సంకీర్తనలతో శ్రీరామచంద్రుని అక్షింతలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కోన సాయిబాబు స్వామి, నిర్వాహకులు పల్లోలు రాజనాల, పల్లోలు బుల్లయ్య, ఆములూరు నాగార్జున,పల్లోలు బాబు, గుంటి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జగనన్న తోడు రుణాలు రూ. 18.21 కోట్లు లబ్దిదారులకు జమ

విశాలాంధ్ర - తిరుపతి : చిరు వ్యాపారుల ఆర్థిక స్వావలంబన కోసం, నడ్డి విరిచే వడ్డీలకు చెల్లుచీటీ చెబుతూ చిరు వ్యాపారులకు అండగా నిలబడాలన్న సదుద్దేశంతో.. నేడు గురువారం ఉదయం వరుసగా నాలుగో ఏడాది ఎనిమిదవ విడత జగనన్న తోడు వడ్డీ రీయింబర్స్ మెంట్, ఈ పథకం ద్వారా చిరు వ్యాపారులకు రూ.10వేల వరకు వడ్డీలేని రుణం కల్పిస్తూ , పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికీ రూ.10వేలు అంతకు పైగా రుణాలు..! రాష్ట్రంలోని 3,95,000 మంది చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా కొత్తగా రూ. 417.94 కోట్లు కొత్త రుణాలు అందించడంతో పాటు, గత 6 నెలలకు సంబంధించిన రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో గౌరవ సీఎం వైయస్. జగన్ మోహన్ రెడ్డి జమ చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, ఎంఎల్సి సిపాయి సుబ్రమణ్యం, సత్యవేడు ఏం.ఎల్.ఏ. ఆదిమూలం, పిడి డిఆర్డిఎ జ్యోతి, మెప్మా అధికారులు, మహిళా లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే ఆదిమూలం వారు సంయుక్తంగా మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఫుట్‌పాత్‌ల మీద, వీధుల్లో తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు అమ్ముకుని జీవించేవారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, గంపలు, బుట్టలలో వస్తువులు అమ్మేవారు, సైకిల్, మోటారు సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసేవారితో పాటు, సంప్రదాయ చేతివృత్తుల కళాకారులు, ఇత్తడి పని చేసేవాళ్లు, బొబ్బిలి వీణ, లేస్ వర్క్, కలంకారీ, తోలుబొమ్మలు, కుమ్మరి తదితర వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ ఈ జగనన్న తోడు పథకం ఒక వరం అని తెలిపారు. నేడు గౌరవ ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న తోడు ఎనిమిదవ విడత రుణాల, వడ్డీ రీఇంబర్స్మెంట్ ని కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని, మన జిల్లాలో డి.ఆర్.డి.ఏ ద్వారా గ్రామీణ మరియు మెప్మా ద్వారా పట్టణ ప్రాంతాల చిరు వ్యాపారులకు ఎనిమిదవ విడత జగనన్న తోడు నందు జిల్లాలో 16541 మందికి బ్యాంకుల ద్వారా సుమారు రూ.17.50 కోట్ల రుణాలు అందించడం జరుగుతోందని, గతంలో వారు తీసుకున్న రుణాలకు జిల్లాలో 30782 మంది చిరు వ్యాపారులకు సుమారు రూ. 70.71 లక్షలు వడ్డీ రీఇంబర్స్మెంట్ లబ్ది (పూర్తి వడ్డీ రుణ మాఫీ) జమ కానున్నదని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న చురుకైన చర్యల కారణంగా సకాలంలో రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులు, సంప్రదాయ చేతివృత్తుల వారికి నిత్యం అందుబాటులో మూలధనం ఉంటోందని అన్నారు. సున్నా వడ్డీకే రుణాలు అందిస్తూ జగనన్న తోడు పథకం అమలు చేస్తున్నారనీ అన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్డీలేని రుణాలు అందిస్తున్నది మన రాష్ట్ర ప్రభుత్వం అని కొనియాడారు.ఇప్పటికీ అర్హత కలిగి లబ్ది చేకూరని వారు వుంటే సచివాలయం లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిఎం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గారు ప్రజా ప్రతినిధులతో, సంబంధిత అధికారులతో కలిసి ఎనిమిదవ విడత కింద రుణాలు మరియు వడ్డీ రీయింబర్స్మెంట్ నగదు కలిపి సుమారు రూ. 18.21 కోట్ల మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, మెప్మ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి

- బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 18వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో పడుతున్న బాధలను గురించి ప్రజలు ఆమెకు వివరించారు. శ్రీకాళహస్తిలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే రాబోయే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, యూనిట్ ఇంచార్జీలు రామకృష్ణ, బుజ్జి, మాజీ కౌన్సిలర్ నివేదిత మోరె, ఇందిరా పవార్, ఉమేష్ రావు, రియాజ్, నూర్ మహ్మద్, అహ్మద్ బాషా, శరత్, ప్రసాద్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

---- మాజీ ఎంపీ చింతా మోహన్ ----

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :మండలకేంద్రంలో తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ,తన అనుచరులతో కలసి ప్రజలను కలసి కరపత్రాలు పంపిణీ చేసి, మీడియా సమావేశం నిర్వహించారు.ధరలు,పన్నులు,నిరుద్యోగాన్ని తగ్గించగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటే,ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు,సమ్మెలపై హామి,సర్పంచులకు నిధులు లేవు- విధులు నిధులు యధాతదం, ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పాత పింఛన్ విధానం కాంగ్రెస్ తోనే సాధ్యం, రైతులకు రుణమాఫీ,గిట్టుబాటు ధర కాంగ్రెస్తోనే సాధ్యం,నిరుద్యోగం బాగా పెరిగింది-ప్రతి ఒక్కరికి నిరుద్యోగ భృతి,దుగ్గరాజ పట్టణం, మన్నవరం,శ్రీకాళహస్తి, నడికుడి ప్రాజెక్టులు పూర్తి కాంగ్రెస్ తోనే,ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ విద్యార్థులు అందరికీ స్కాలర్షిప్పులు,ఫైనాన్స్ కార్పొంషన్లు, ప్రతి నిరుపేద మహిళలకు రెండు బెడ్ రూముల ఇండ్లు,అప్పులు మాఫీ,తెలంగాణ కర్ణాటకలో ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,సిలిండర్ 500 రూపాయలకు, నిరుద్యోగ భృతి, నిరుపేదలకు 10 కిలోల ఉచిత బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు, పింఛన్ల పెంపు, రైతు రుణమాఫీ గ్యారెంటీ. అందుకే అందరం చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ను ఆంధ్రాలో, కేంద్రంలోని గెలిపిద్దాం అంటూ ముంద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచారు.సత్యవేడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అని ప్రశ్నించగా పని చేసే వారికి తగిన గుర్తింపు కాంగ్రెస్ లో ఉంటుందని,అభ్యర్థి ని అధిష్టానం నిర్ణయిస్తుందని తిరుపతి మాజీ ఎంపీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చింతా మోహన్ అన్నారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కర్ణాటక తెలంగాణ సలహాలు ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు. ఉపాధి కల్పన కోసం శ్రీ సిటీని ఏర్పాటు చేసిన దానిలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం ఉందని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చారు.

ఆడుదాం ఆంధ్ర కోకో బ్యాడీట్మెంటన్

పాలమంగళం జట్టు ఘనవిజయం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర ఖో ఖో మరియు బ్యాడ్మింటన్ పురుషులు మరియు మహిళల క్రీడా పోటీలను నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించడం జరిగినది, పురుషుల ఖో ఖో ఫైనల్ పోటీలలో కొండల చెరువు సచివాలయం పై పాలమంగళం సచివాలయం 22-04 స్కోరు తేడాతో పాలమంగళం జట్టు విజయాన్ని సాధించి నియోజకవర్గస్థాయికి ఎంపిక కాబడినది అదేవిధంగా బ్యాట్మెంటన్ పురుషుల పోటీలలో నారాయణవనం-3 సచివాలయం పాలమంగళం సచివాలయం పై 2-0 స్కోర్ తేడాతో విజయం సాధించి నియోజకవర్గస్థాయికి ఎంపిక కాబడినది మహిళల బ్యాట్మెంటన్ పోటీలలో అరణ్యం కండ్రిగ జట్టు తుంబూరు సచివాలయం పై 2-0 స్కోరు తేడాతో విజయం సాధించి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక కాబడినది. ఈ పోటీల పర్యవేక్షణకు ఎంపీడీవో కృష్ణమూర్తి ఏవో శేఖర్, మండల కోఆర్డినేటర్ జయప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశులు, జయప్రద, సదాశివం, రాజా, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి



విశాలాంధ్ర - పాకాల : రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం పాకాల మండలంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. గురువారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో పాకాల పట్టణ సమీపంలోని పాలినేని వారి పల్లి వద్ద గుంతకల్ నుండి తిరుపతికి వెళ్లే రైలు కిందపడి ఒక గుర్తుతెలియనివ్యక్తి మృతి చెందాడు. దీన్ని గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయసు సుమారు 65 సంవత్సరములు ఉంటుందని మృతుడి వివరాలు, మృతికి గల కారణాలు విచారణలో తేలాల్సి ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై రైల్వే ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట చర్యలు

------ డి.ఎస్.పి యశ్వంత్ ------

విశాలాంధ్ర - పాకాల : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిష్ట చర్యలు చేపట్టనున్నట్లు డిఎస్పి యశ్వంత్ తెలిపారు. గురువారం పాకాల మండలంలోని పోలింగ్ కేంద్రాలను డిఎస్పీ యశ్వంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల మండలంలో 53 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చేపట్టాల్సిన చర్యలను గురించి సిబ్బందికి సూచించామని, పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీలలో రౌడీషీటర్లను, అల్లరి మూకల ను గుర్తించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఓబులేసు, ఎస్సై రామకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సి.టి.ఐ. వెంకటేశ్వరరావుకు

రైల్వే సేవ పురస్కార్ అవార్డు

విశాలాంధ్ర - రేణిగుంట : ఎస్ వెంకటేశ్వరరావు రైల్వే ఉత్తమ సేవ పురస్కార్ అవార్డును అందుకున్నారు.రేణిగుంట రైల్వేలో స్లీపర్ డిపో సిటిఐ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఈ అవార్డును అందుకున్నారు. వెంకటేశ్వరరావు గుంతకల్ డిఆర్ఎం కార్యాలయంలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తనకు అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎం, సీనియర్ డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

కాలనీని ముంచేస్తున్న మురుగు నీరు

విశాలాంధ్ర -బాలాయపల్లి : తరాలు మారిన యుగాలు మారినా గిరిజనులు బ్రతుకులు మారే పరిస్థితి కానరాని సంఘటన బాలాయపల్లి మండల పరిషత్ కార్యాలయంకు కూత వేటు దూరం లో ఉన్న గిరిజన కాలనీ ఇళ్లల్లోకి వృధా గా పోతున్న పంచాయతీ నీరు ఇళ్లను ముంచేస్తున్న అధికారు లు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అధికారుల దృష్టికి తీసుకు పోయిన పట్టించుకోలేదని గిరిజన తెలిపారు. వృధాగా పోతున్న నీరు మురిగి ఇళ్లల్లోకి రావడంతో దుర్గంధమైన వాసన వస్తుంది ఇక విపరీతమైన దోమలతో చీకటి పడితుందంటే భయమేస్తుందని వాపోతున్నారు. పంచాయతీ నీళ్లు వృధాగా తమ గిరిజన వాడవైపు వదలడంతో ఆ నీరంతా నిల్వ నిలబడి మురిగడంతో ఇళ్ళలో భోజనం చేయ లేని పరిస్థితి తమకు నెలకుని ఉందని తెలుపుతున్నారు.ఇంటిలోకి పోవాలంటే మురుగు నీరు తోక్కడంతో కాళ్ళు దుర్గదమైప వాసన వస్తుంది వెంటనే దురదులు వస్తున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే వృధాగా పోతున్న నీరును అరికట్టాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని గిరిజనులు చెబుతున్నారు.

అడగకనే అన్నీ ఇచ్చారు.. అభివృద్ధి చేశారు..! చెవిరెడ్డి మోహిత్ రెడ్డికే మా ఓటు

–చెవిరెడ్డి లక్ష్మీకి మాట ఇచ్చిన పెరుమాళ్లపల్లి వాసులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :"చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను తమ కుటుంబం కంటే ఎక్కువగా భావించి అడగకనే అన్నీ ఇస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నీడలో సంతోషంగా ఉన్నామని.. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని పెరుమాళ్ల పల్లి వాసులు బహిరంగంగా మాట ఇచ్చారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గురువారం గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె ఆ తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చెవిరెడ్డి చేసిన ప్రగతి పనులను గడప గడపలో వివరించారు. గ్రామంలో ఇంకా ఏదేనీ సమస్యలు ఉన్నట్లయితే తమకు తెలపాలని, ఎమ్మెల్యే ద్వారా అధికారులకు తెలియపరచి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి గడపలో ఆమెకు సాదరంగా ఆహ్వానం పలికిన మహిళలు మోహిత్ రెడ్డిని తమ బిడ్డలా ఆదరిస్తామని చెప్పారు. కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. పండుగలు వచ్చినా, ఆరోగ్య సమస్యలు వచ్చినా నేనున్నాను అంటూ అండగా నిలబడే చెవిరెడ్డి వంటి నాయకుని బిడ్డను తాము నిండు మనస్సుతో ఆదరిస్తామని చిరునవ్వుతో మాట ఇచ్చారు. అంతకు ముందు గ్రామ పెద్దలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి తామంతా ఐక్యంగా కలసి పనిచేస్తామని చెవిరెడ్డి లక్ష్మీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీనేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి నేత సీఆర్ రాజన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిత్తూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, తిరుచానూరు మాజీ సర్పంచ్ సిఆర్ రాజన్ జన్మదిన వేడుకలను గురువారం, తిరుపతి (తిరు చానూరు), చిత్తూరులో అత్యంత ఘనంగా నిర్వహించారు.చిత్తూరు నగరంలోని విజయ దుర్గ కళ్యాణ మండపంలో ఈయన జన్మ దిన వేడుకలను భారీ ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రుల నడుమ సిఆర్ రాజన్ భారీ కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త డీకే బద్రీనాథ్ మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు చిత్తూరు నగర మాజీ మేయర్ కటారి హేమలత తెలుగు మహిళ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సీఎం విజయ మాజీ కౌన్సిలర్లు దేవా ఉదయ్ కేజీ త్రిమూర్తులు విజయ్ కుమార్ జనసేన జిల్లా కార్యదర్శి దేవినేని యశ్వంత్ లతో పాటు పలువురు ప్రముఖులు సి ఆర్ రాజన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సి ఆర్ రాజన్ కుటుంబ సభ్యులు అభిమానులతో కలిసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు

నిరుపేదలు పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలి

ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి

విశాలాంధ్ర - గూడూరు : నిరుపేదలు పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలని ఫల సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ అన్నారు. గురువారం గూడూరు బాలాజీ నగర్ లోని ఆ సంస్థ కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సహకారంతో 15 కుటుంబాలకు 18 రకాల ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు కూడా భోగి, సంక్రాంతి పండుగలు ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో పిండి వంటలు (5 రకాల స్వీట్స్, అరిసెలు, మురుకులు, కజ్జి కాయలు, మిక్చర్) పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన రావు, పురందర్ రాజు, ప్రభాకర్, దయాకర్, కేఆర్ఎం, రాము, కోట వెంకటేశ్వర్లు, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి పెంచలయ్య, పిల్లిల శీను, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్‌ను కలిసిన మల్లు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సనత్ నగర్లో గురువారం గూడూరు మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ మహిళా నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళిర్ ను కలిశారు. గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గా మురళిని అధిష్ఠానం నియమించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మేరిగ మురళిని ఘనంగా సన్మానించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు కాంద్ర నారాయణ రెడ్డి, పలువురు మహిళా నాయకులు ఉన్నారు.

జయహో బీసీ సదస్సులను జయప్రదం చేయండి

మండలాధ్యక్షులకు మాజీ ఎమ్మెల్యే పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో జయహో బీసీ సదస్సులను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గూడూరు టీడీపీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో జయహో బీసీ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం గూడూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న బీసీ సదస్సుకు గూడూరు పట్టణం, రూరల్ పరిధిలోని టీడీపీ నాయకులు, బీసీ సెల్ నాయకులందరూ హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, నటశేఖర్, సునీల్ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి మేల్కొలుపువెంకటగిరి మునిసిపాలిటీ శివాలయం సచివాలయం పరిధి లోని 13 వార్డులో వార్డు రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే.మన రాష్ట్రలి కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్తిరుపతి జిల్లాఅధ్యక్షులువెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శివాలయం సచివాలయం పరిధిలోని 13వ వార్డు పరిధిలో మొదటి రోజు ఉదయం 6:30 గంటలకుప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని ప్రజలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి యువరాజా సర్వజ్ఞకుమారి యా చంద్ర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేదురుమల్లిచే ఆడుదామా ఆంధ్ర పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- వెంకటగిరి :రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి మున్సి పాలిటీ లోని విశ్వోదయ కాలేజ్ గ్రౌండ్స్ నందు మండల స్థాయిలి ఆటలు పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం లో లిముఖ్యఅతిథిగా పాల్గొని కబడ్డి టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నా అనంతరం టాస్ వేసి కబడ్డి టోర్నమెంట్ ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి . ఈ కార్యక్రమంలో వెంకటగిరి మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వఅధికారులు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలే ఇంటికి పంపిస్తారు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపిస్తారని గూడూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో గూడూరు నియోజక వర్గంలో పంపలేరు బ్రిడ్జి, విద్యానగర్ వరకు నాలుగు రోడ్ల రహదారి, పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎటువంటి అభివృద్ధి జరగలేద న్నారు. మున్సిపాలిటీ, అంగన్వాడి వర్కర్లు ఇంకా పలు ఉద్యోగ సంఘాలు సమ్మెకు దిగాయని వెల్లడించారు. ప్రజ లందరూ సైకో పోవాలి, సైకిల్ రావాలని కోరుకుం టున్నారని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిని ప్రజలు ఇంటికి పంపిస్తారన్నారు. ఈ సమావేశంలో నాయకులు బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, శేఖర్, వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గూడూరుకు సహకరించాలి

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్

విశాలాంధ్ర - గూడూరు : సంక్రాంతి పండుగల నేపధ్యంలో గూడూరులో పేరుకు పోయిన చెత్తా చెదారాలను మరో రెండు రోజుల్లో తరలించి పరిశుభ్ర గూడూరుకు తీర్చిదిద్దాలని పారిశుధ్య కార్యదర్శులు, కార్మికులకు స్వచ్ఛ ఆంధ్ర సంస్థ ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వర్లుతో కలిసి శానిటరీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సమ్మె విరమించారన్నారు. శానిటరీ కార్యదర్శులు విధులలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గూడూరును స్వచ్ఛ గూడూరుగా తీర్చిదిద్దేందుకు కంకణబద్దులై ఉండాలన్నారు. అనంతరం కమిషనర్ తో కలిసి గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను ఆమె దగ్గరుండి పర్యవేక్షించారు. సిబ్బందికి సూచనలిచ్చారు.

రాజా ప్యాలెస్‌కు వెళ్ళిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి లోని రాజా గారి కోటలో వెంకటగిరి రాజా కుటుంబీకులు రాంప్రసాద్ యాచేంద్రను,ఎన్విబిసి చైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణ యచేంద్ర మర్యాద పూర్వకంగా కలిసి వారి యోగ క్షేమాలను గురించి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

నేటి యువత డా.బి.ఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు: నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని చిత్తూరు ఎంపీ రెడ్డప్ప తెలిపారు.గురువారం స్థానిక పి సి ఆర్ జూనియర్ కళాశాలలో సామాజిక సమతా సంకల్పం లో భాగంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను చిత్తూరు ఎం పి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు,నగర మేయర్ అముద,డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చిత్తూరు ఎంపి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగి స్తూభారత దేశం లో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి విజయవాడలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో 125 అడుగుల ఎత్తుగల మన భారత రాజ్యాంగం నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని సుమారు రూ.450 కోట్లు ఖర్చు చేసి స్థాపించారని తెలిపారు.గతంలో జమిందార్లు వంటి వారికి మాత్రమే సొంతమైన ఓటు హక్కుని రాజ్యాంగం ద్వారా 18 సం. లు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించారని, మన జాతీయ జెండా నిర్మాణంలో అశోక చక్రాన్ని సూచించారని తెలిపారన్నారు. మానవాళి కోసం, మానవీయత కోసం,అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసార న్నారు.ముఖ్యమంత్రి అంబేద్కర్ స్ఫూర్తి తో అట్టడుగు వర్గాల వారి సంక్షే మానికి కృషి చేస్తున్నారని, పేద విద్యార్థులను విదేశాలకు వెళ్లి చదువుకో వడానికి తోడ్పాటు ను అందిస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అమలులో చిత్తూరు జిల్లా ను తారా స్థాయికి చేరుస్తున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గం లో నడుస్తూ సమాజానికి మార్గదర్శకం గా నిల వాలని విద్యార్థులకు సూచించారు. జే సి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ. డా.బి.ఆర్ అంబేద్కర్ మన దేశంలో అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేసిన మహాను భావులని,అటువంటి మహనీయుని స్ఫూర్తి గా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి విజయ వాడలో 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన ఆ స్థలం రాబోవు కాలంలో మంచి పర్యాటక స్థలంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ నెల 19 న సగర్వంగా ఈ విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి లో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిం దని, విద్యార్థులు,యువత అంబేద్కర్ ను ఆసరాగా తీసుకొని సమాజం పట్ల బాధ్యతగా మెలగాలన్నారు. అనంతరం పి సి ఆర్ జూనియర్ కళాశా లలో నాడు- నేడులో భాగంగా మంజూరైన ఆర్వో ప్లాంట్ ను,నూత నంగా నిర్మించిన టాయిలెట్స్ ను ఎంపీ, జేసీ, నగర మేయర్ ప్రారం భోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డి డి రాజ్య లక్ష్మి, జెడ్పీ సిఈ ఓ ప్రభాకర్ రెడ్డి, బి సి కార్పొరేషన్ ఈ డి శ్రీదేవి, మునిసి పల్ కమీషనర్ అరుణ, డివిఎంసి సభ్యులు వి.రాజ్ కుమార్, పి.బాబు, ఎ.దేవ రాజులు,ఆల్ ఇండియా ఎస్ సి, ఎస్టీ ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎస్.మునిస్వామి, వివిధ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయ కులు,ప్రజా ప్రతినిధులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు ,విద్యార్థిని ,విద్యార్థులు,తదితరులుపాల్గొన్నారు.

హనుమజ్జయంతి వేడుకలలో మంత్రి రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా నగరి మున్సిపాలిటీ సత్రవాడ నందు హనుమజ్జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి కరివరదరాజ స్వామి వారి ఆలయము నందు వెలసివున్న వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో విశేషంగా జరిగిన స్వామివారి జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు అనంతరం ఆలయ పండితులు వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామివారికి విశేషంగా అలంకారం చేసి పూజా కార్యక్రమం అనంతరం స్వామివారిని సాయంత్రం మాడ వీధి ఊరేగింపులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో ప్రజలందరూ ఐక్యంగా ప్రతి ఒక్కరు ఆరోగ్య ఐశ్వర్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషంగా ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజల సంక్షేమము అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా నగరిలో మూడోసారి నన్ను ఎమ్మెల్యేగా మళ్లీ ప్రజలు ఆశీర్వాదము మరియు దేవుడు ఆశీస్సులతో గెలవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో స్వామివారి ఆలయ పాలకమండ సభ్యులు మరియు వేద పండితులు వేదమంత్రాలతో మంత్రి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈఓ, ఆలయ పాలక మండల సభ్యులు, నిర్వాహకులు, సత్రవాడ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కబడ్డీ పోటీలలో కోగిలేరు జట్టు విజేత

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఆడదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడల్లో భాగంగా గురువారం స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో పురుషుల విభాగంలో కోగిలేరు జట్టు గెలుపొందినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం తెలిపారు. బుధవారం నిర్వహించిన వాలీ బాల్ మండల స్థాయి పోటీల్లో చలమంగళం జట్టు గెలుపొందగా బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో కోగిలేరు జట్టు, మహిళల విభా గంలో నాగిరెడ్డిపల్లి జట్టు గెలుపొందాయి అలాగే గురువారం నిర్వ హించిన కబడ్డీ పోటీలలో మహిళల విభాగంలో కోగిలేరు, నాగిరెడ్డిపల్లి జట్లు ఫైనల్ మ్యాచ్లో తలపడగా నాగిరెడ్డిపల్లె జట్టు గెలుపొందింది అలాగే పురుషుల విభాగంలో కోగిలేరు, చలమంగళం జట్లు ఫైనల్ మ్యాచ్లో తలపడగా ఆట ప్రారంభమైన ఐదు నిమిషాల వ్యవధిలో చలమంగళం జట్టు క్రీడాకారులు అంపైర్ నిర్ణయాన్ని తప్పు పట్టడంతో మ్యాచ్ కొంత సమయం నిలిపివేశారు అంపైర్లు అక్కడ ఉన్న అధికా రులు గ్రామ పెద్దలు చలమంగళం క్రీడాకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు ఎంత చెప్పినా వినకుండా పోవడంతో 30 నిముషాల వ్యవధి ఇచ్చి క్రీడాకారులు మళ్లీ ఆడాలని అంపైర్లు సూచించారు ఐతే

చలమంగళం జట్టు క్రీడాకారులు మైదానం నుండి వెళ్లిపోవడంతో సుమారు 40 నిముషాలు వేచి చూసి వారు రాకపోవడంతో అప్పటికి ఆట ప్రారంభమైనప్పటి నుంచి ఐదు నిమిషాల వ్యవధిలో కోగిలేరు పది పాయింట్లు సాధించగా చలమంగళం 0 పాయింట్లు సాధించినట్లు అంపైర్లు తెలిపారు. దీంతో కోగిలేరు జట్టును మండల స్థాయి విజేతగా ప్రకటించారు వాలీబాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలలో మండల స్థాయి లో గెలుపొందిన జట్లను నియోజకవర్గస్థాయికి పంపనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శారదా దేవి పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు పీడీలు అన్నాదొరై తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తుల పట్ల

ఆసక్తి చూపాలి

----- చిత్తూరు డిఆర్‌డిఏ పిడి తులసి -----

విశాలాంధ్ర -చిత్తూరు: నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తుల పట్ల ఆసక్తి చూపాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి పేర్కొన్నారు. గురువారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో పి ఎం ఎఫ్ ఎం ఈ లబ్ధిదారులు , రైతులకు నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తులపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలు చిరుధాన్యాల పట్ల ఆసక్తి చూపుతున్నాయని. దీంతో పకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో సహజసిద్ధమైన వ్యవసాయ విధానంతో పండిన వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. అయితే ఈ తయారీ విధానం పైన సంపూర్ణ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఏ ఉత్పత్తి అయిన ఎక్కువ రోజులు నిల్వ ఉండి అందులో ఉన్న పోషకాలు సహజ సిద్ధంగా ఉంటే అలాంటి ఆహార ఉత్పత్తులకు ప్రపంచ దేశాల్లో మంచి మార్కెట్ ఉంటుందన్నారు. అయితే స్థానికంగా ఉన్న వనరులతోపాటు మార్కెటింగ్ సదుపాయాలను పరిగణలోకి తీసుకుని ఈ ఉత్పత్తుల తయారీకి మక్కువ చూపాలన్నారు. జిల్లా లో బెల్లం, వేరుశనగ, చింతపండు, మామిడి, తోపాటు ఇతర బేకరీ ఉత్పత్తులను ఈ తరహా విధానంలో తయారు చేయడానికి పరిస్థితులు అనుగుణంగా ఉన్నట్లు తెలిపారు. అయితే దీనిపైన సంపూర్ణ

పరిజ్ఞానం ఉండాలన్నారు. ఇందుకోసమే ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనిపై మక్కువ ఉన్న రైతులకు ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు తదితర యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు. ఇందులో యూనిట్ విలువలో 10 శాతం లబ్ధిదారుని వాటా చెల్లిస్తే 35 శాతం సబ్సిడీ ,55 శాతం రుణ ముగా అందించడం జరుగుతున్నారు. ఇది చక్కటి అవకాశమని ఇలాం టి ఆహార ఉత్పత్తుల తయారీ విధానం పైన పరిజ్ఞానం పెంచుకొని యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి లాభాలను పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా అహాల్ జా సంస్థ ప్రతినిధులు సుభాష్ కిరణ్ ,కార్తీక్ లు నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తులను ఎలా చేయాలి, రుణ సదుపాయం ,గ్రేడింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ సదస్సులో డిపిఎంలు వెంకటేష్ ,రవి కుమార్, ఏపీఎంలు సూరి ,మధు, పలువురు రైతులు పీఎం ఎఫ్ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలకు వెలకట్టలేం

- ఆర్టీసీ వైస్ చైర్మెన్ విజయానంద రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రభుత్వానికీ, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న వాలంటీర్ల సేవలకు వెలకట్టలేమని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తెలిపారు. గురువారం వాలంటీర్లల సేవను గుర్తిస్తూ చిత్తూరు నియోజకవర్గంలోని గుడిపాల చిత్తూరు మండలం చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని వాలంటీర్లకు ఉచితంగా నూతన వస్త్రాలను సంక్రాంతి కానుక అందజేశారు. ప్రతి వాల్ ఇంటర్ కు రెండు చీరలు, రెండు షర్టు , రెండు ప్యాంటులతో పాటు వాటిని కుట్టడానికి అయ్యే ఖర్చుకు గాను వెయ్యి రూపాయల నగదును అందించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి ప్రజలకు సేవ చేయాలన్న తపనతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా వాలంటీర్లు తమ విధులను నిర్వహిస్తున్నారని వారికి ఎంత చేసినా తక్కువే నని కొనియాడారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం, అవినీతి లను నివారించి, జగనన్న పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో పడేలా కృషి చేస్తూ , ప్రతి పేదవాడి ఇంట్లో కొత్త సభ్యుడిగా మన్ననలు పొందుతున్న వాలంటీర్ కు సెల్యూట్ చేస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు వైసీపీ నేతలు వాలంటీర్లు పాల్గొన్నారు.